ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 36 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం 04 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

## శ్రీవారి ఆలయంలో దర్శనాలు ప్రారంభం

- చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయ తలుపులు మూసిన వైనం
- గ్రహణం విడిచిన తర్వాత శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతిం
- తిరిగి ప్రారంభమైం అన్న ప్రసాద వితరణ
- ఘనంగా కుమార ధార తీర్థ ముక్కోటి



# చంద్రబాబు, పవన్ భేటీ

- తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ
- గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంతనాలు
- జల్ జీవన్ మిషన్, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం, రోడ్ల నిర్మాణంపై సమాలోచనలు
- రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు – వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్ ': పవన్ కల్యాణ్
- ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగుల సమస్య పరిష్కరించడానికి సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్? భేటీ అయ్యారు. ఈ క్రమంలో వారు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ప్రతిష్టాత్మకమైన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం పక్కనబెట్టగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 55 లీటర్ల తలసరి నీటి వినియోగమే లక్ష్యంగా పథకానికి రూపకల్పన చేశారు. పథకం 100 శాతం అమలు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

**రాజకీయ పరిణామాల చర్చ:**

ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల కోట్ల నిధులు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా మ్యాజిక్ డ్రైన్లు, రోడ్ల నిర్మాణం – నిర్వహణపైనా సీఎంతో డిప్యూటీ సీఎం చర్చలు జరిపారు. ఉదయాన్నే హనుమాన్ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ అక్కడి నుంచి నేరుగా సీఎం నివాసానికి వెళ్లారు.

## వన్యప్రాణి సంరక్షణలో దేశానికే దిక్సూచి 'ప్రాజెక్ట్ హనుమాన్'

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- 'కాన్ఫ్లిక్ట్' నుంచి 'కో–లివింగ్' వైపు అడుగులు..
- ఏఐ సాంకేతికతతో ముందస్తు హెచ్చరికలు..
- వన్యప్రాణి దాడుల్లో మృతి చెందితే రూ. 10 లక్షల పరిహారం
- 24 గంటల్లోనే చెల్లింపు : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



## పాక్షికంగా తెరుచుకున్న గగనతలం

- యూఏఈ నుంచి భారత్‌కు చేరుకున్న ఎయిరిండియా ఫ్లైట్
- 149 మంది ప్రయాణికులకు ఘనస్వాగతం పలికిన ఎయిరిండియా
- మంగళవారం రోజు విదేశం నుంచి వచ్చిన తొలి విమానం ఇదే
- ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు
- దుబాయ్ ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు : కేంద్రం
- ఆ విమానానికి ఎయిర్ ఇండియా ఘన స్వాగతం
- యూఏఈ టు భారత్ నాలుగు ప్రత్యేక విమాన సర్వీసులు : స్పైస్ జెట్

ఎట్టకేలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గగనతలం పాక్షికంగా తెరుచుకుంది. దీంతో అక్కడి నుంచి భారత్‌కు విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం 149 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం దుబాయ్ నుంచి న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. పశ్చిమాసియాలో సైనిక ఘర్షణ జరుగుతున్న వేళ గత 24 గంటల్లో భారత్‌లోకి ప్రవేశించిన తొలి అంతర్జాతీయ విమాన సర్వీసు ఇదే. ఇక యూఏఈలో ఇరుక్కుపోయిన



భారతీయులను తీసుకొచ్చేందుకు ఫుజైరా నుంచి దిల్లీ, ముంబయి, కొచ్చిలకు నాలుగు ప్రత్యేక విమానాలను నడుపుతామని స్పైస్ జెట్ ప్రకటించింది. యూఏఈ నుంచి భారత్‌కు పాక్షికంగా విమాన సర్వీసులు ప్రారంభమైన విషయాన్ని తెలుపుతూ భారత విదేశాంగ శాఖకు చెందిన ప్రవాస భారతీయుల తరలింపు విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది.

## 48 గంటల్లో 8 పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ

- ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ
- ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ
- ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ
- ఆందోళన వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ
- చర్చలు, దౌత్యానికే భారత్ మద్దతు
- ప్రాంతీయ ప్రభుత్వాలతో సంప్రదింపులు
- పశ్చిమాసియా పరిణామాలపై మంత్రిత్వ బృందం ఏర్పాటు



# కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి

పని తీరు బాలేకపోతే సస్పెండ్ చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి
సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం
సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు
ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
కలెక్టర్లు నెలకు కనీసం 10 రోజులైనా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించాలని, ఐదు దశల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాఖలవారీగా 10 వివిధ థీమ్‌లతో 99 రోజుల కార్యక్రమం నిర్వహించనున్నారు. సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు.



# నాది స్వతంత్ర జెండా

- మరొకరి వెలుగులో ప్రకాశించను
- పెద్ద లక్ష్యంతో పార్టీ.. మే మొదటి వారంలో ప్రకటన
- సిసోడియాకు ఆప్ మద్దతిచ్చినట్లు.. బీఆర్ఎస్ నాకు ఇవ్వలేదు
- కేసీఆర్, కేటీఆర్ సహా పెద్ద నేతలెవరూ మాట్లాడలేదు
- ఆ నేతలకు, ఆ పార్టీకి కోర్టు తీర్పు చెంపపెట్టు
- నీళ్లు, నిధులు, నియామకాల్లో బీఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్‌దీ అదే బాట.. మూడేళ్లలో ఎవరేంటో ప్రజలే తేల్చేస్తారు



బీఆర్ఎస్ నుంచి ఓట్లు చీల్చాలనే చిన్న లక్ష్యంతోనో, కురచ ఉద్దేశాలతోనో తాను పార్టీ పెట్టడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ తత్వం, మానవత్వం ప్రధాన ప్రాతిపదికలుగా రాజకీయ పార్టీ
కొత్త

"మద్యం కుంభకోణంలో నాపై ఆరోపణలు, కేసు పెడుతున్నారన్న విషయాలపై తొలిసారి వార్త వచ్చింది. ఆ రోజే నేను కేసీఆర్ దగ్గరకు వెళ్లాను. ఇది కరెక్టేనా? అని ఆయన అడిగారు. నేను కాదని చెప్పాను. అయితే ఇదే విషయాన్ని మీడియాతో చెప్పమన్నారు. ఆయననే చెప్పమని అడిగితే.. ఫర్వాలేదు బలంగా చెప్పు, ధైర్యంగా ఉండు అన్నారు. అప్పుడే కాదు.. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లో పెద్ద నాయకులు నాకు అండగా మాట్లాడలేదు. ఎవరూ ఖండించలేదు. తప్పు చేశానేమో అనే భావన ప్రజల్లో కల్పించారు. అలాంటి వ్యక్తులు, పార్టీలకు కోర్టు తీర్పు చెంపపెట్టు" - కవిత

## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం
శుభాకాంక్షలు తెలిపిన జగన్



## హామీలు అమలు చేయాలని అడిగితే తప్పా..?

- రెండేళ్లు అవుతున్నా.. హామీలకు దిక్కూమొక్కూ లేదని ప్రశ్నించడం నేరమా
- అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై దమన కాండ అత్యంత హేయం
- చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం



అమరావతి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై చంద్రబాబు సర్కారు ప్రదర్శించిన దమనకాండ అుత్యంత హేయమని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు 'ఛలో విజయవాడ'కు తరలివచ్చిన అంగన్‌వాడీ ముహిళలను నిద్రిస్తున్న సమయంలో అత్యంత దారుణంగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని వైఎస్ జగన్ తప్పుబట్టారు. ఈ మేరకు చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో వైఎస్ జగన్ మంగళవారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. చంద్రబాబు ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు,

# హామీలు అమలు చేయాలని అడిగితే తప్పా..?

హెల్పర్లు గట్టిగా అడగడం తప్పు అవుతుందా? రెండేళ్లు అవుతున్నా.. ఆ హామీలకు దిక్కూ మొక్కూ లేదని నిలదీయడం, ప్రశ్నించడం నేరం అవుతుందా? అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై మీ దమనకాండ అత్యంత హేయం. మహిళలని కూడా చూడకుండా వారిపై లాఠీఛార్జీ.. పోలీసుల చేత బలప్రయోగం.. ఎక్కడికక్కడ నిర్బంధం.. వారికి కనీస సౌకర్యాలు కూడా లేకుండా చేసి అత్యంత అమానవీయంగా వ్యవహరించారు. ఇలా చేయడానికి మీకు సిగ్గనిపించడం లేదా? వాళ్లు ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే... ఈరోజు ఉదయం చర్చలకు పిలుస్తామని చెప్పి, ముందు రోజు రాత్రే నిరసన శిబిరాలకు కరెంటు తీసివేసి, కంచెలు వేసి, కనీసం ఆహారం, తాగునీళ్లు అందకుండా చేయడం దారుణం కాదా? ఏరుదాటాక తెప్పతగలేసే మీ ధోరణి, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు ఎగరగొట్టి పచ్చి మోసాలు ఎలా చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారు. ఒక్క అంగన్‌వాడీలకే కాదు.. రైతులకు, విద్యార్థులకు, మహిళలకు, ఉద్యోగులు సహా వివిధ వర్గాల వారికి మీరు చేస్తున్న అన్యాయాలు, వెన్నుపోట్లు శిశుపాలుడి పాపాల్లా పెరుగుతూనే ఉన్నాయి. దీనికి తప్పకుండా మీరు మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది. చంద్రబాబుగారూ.. మీరు తక్షణం అంగన్‌వాడీలు, వర్కర్లకు క్షమాపణలు చెప్పాలని, వారికిచ్చి?చన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా!!

# వన్యప్రాణి సంరక్షణలో దేశానికే దిక్సూచి 'ప్రాజెక్ట్ హనుమాన్'




**గుంటూరు జిల్లా మంగళగిరి, మార్చి 03** మానవ-వన్యప్రాణి సంఘర్షణను శాశ్వతంగా రూపుమాపి, సహజీవనం వైపు అడుగులు వేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "ప్రాజెక్ట్ హనుమాన్" కు శ్రీకారం చుట్టింది. మంగళగిరిలో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 100 అత్యాధునిక రెస్క్యూ వాహనాలు, వైల్డ్ లైఫ్ అంబులెన్సులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు రక్షణ కల్పించడానికి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఏనుగులు లేదా ఇతర క్రూర మృగాలు జనావాసాల్లోకి రాకముందే 'బల్క్ మెసేజింగ్' ద్వారా గ్రామస్తులను అప్రమత్తం చేస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'హనుమాన్ డిజిటల్ యాప్' కమాండ్ కంట్రోల్ సెంటర్ పనిచేస్తాయి. వన్యప్రాణుల దాడిలో దురదృష్టవశాత్తు ప్రాణనష్టం సంభవిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా, ఘటన జరిగిన 24 గంటల్లోనే బాధితులకు పరిహారం అందేలా వ్యవస్థను సరళతరం చేశారు. గాయపడిన వారికి రూ. 2 లక్షలు, పశువుల నష్టానికి మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 93 ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలు, 7 వైల్డ్ లైఫ్ అంబులెన్సులను సిద్ధం చేశారు. ప్రతి వాహనంలో రేంజ్ ఆఫీసర్, వెటర్నరీ డాక్టర్, పారా వెటర్నరీయన్ గిరిజన సహాయకులు ఉండి, ఘర్షణ జరిగిన వెంటనే నిమిషాల్లో స్పందిస్తారు. కర్ణాటక సహకారంతో 4 కుంకీ ఏనుగులను వినియోగిస్తూ, ఇప్పటికే 8 ఆపరేషన్లను విజయవంతం చేసినట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. జంతువులను గాయపరచకుండా, 'సౌండ్ టెక్నాలజీ' (శబ్ద తరంగాలు) ద్వారా తిరిగి అడవిలోకి పంపే అత్యాధునిక విధానాన్ని అమల్లోకి తెచ్చారు. భూమి కేవలం మనిషికే కాదు, జంతువులకు కూడా సొంతం. కలిసి జీవిద్దాం - కలిసి బతుకుదాం అనేదే ఈ ప్రాజెక్ట్ నినాదం" అని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఫ్రంట్‌లైన్ యోధుల సేవలను ఆయన కొనియాడారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ దార్శనికతతో అటవీ శాఖ ప్రజలకు మరింత చేరువైందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి కాంతిలాల్ దండే, చీఫ్ కన్జర్వేటర్ పీవీ చలపతిరావు, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ భేటీ

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం.

**రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు- వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్ ': పవన్ కల్యాణ్**

సీఎంను కలవడానికి ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన అనంతరం ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు రూపొందించిన 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్? మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ:** వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. చిత్తూరు జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్? వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు.

# కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి

సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

**ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి :** 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు నోడల్‌శాఖగా ప్రణాళికశాఖ వ్యవహరించనున్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయి, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 2న నియోజకవర్గస్థాయి, మే 22న జిల్లాస్థాయి కార్యక్రమాలు, ఈ నెల 6న ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 99 రోజుల్లో శాఖలవారీగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పించనున్నారు.

**సస్పెండ్ చేస్తాం :** కలెక్టర్లు నెలకు కనీసం 10 రోజులైనా క్షేత్రస్థాయిలో పర్యటించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలని, కలెక్టర్లు వారానికి ఒకసారి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు. పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల విషయంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, మిల్లర్ల దగ్గర నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కలెక్టర్లు కఠినంగా వ్యవహరించాలని, ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్ పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. పని తీరు బాలేకపోతే కలెక్టర్, ఎస్పీని అక్కడికక్కడే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జూన్‌లో కలెక్టర్ల పని తీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# పాక్షికంగా తెరుచుకున్న గగనతలం

**దుబాయ్ ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు : కేంద్రం**

భారత్ - యూఏఈ మధ్య నడిచే రెగ్యులర్ విమాన సర్వీసుల్లో చాలావరకు ఇప్పటికీ సస్పెన్షన్ దశలోనే ఉన్నాయని భారత విదేశాంగ శాఖకు చెందిన ప్రవాస భారతీయుల తరలింపు విభాగం పేర్కొంది. మార్చి 2వ తేదీ సాయంత్రం నుంచి యూఏఈ, భారత్ మధ్య పరిమిత సంఖ్యలో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయని వెల్లడించింది. యూఏఈలోని దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, దుబాయ్ వరల్డ్ సెంట్రల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుల నుంచి భారత్‌కు విమాన సర్వీసులు నడుస్తున్నాయని తెలిపింది.

దుబాయ్‌లోని ఈ రెండు ఎయిర్‌పోర్టులను పూర్తిగా మూసివేయలేదని, కానీ వాటిలోకి ప్రవేశించే ప్రయాణికులను కఠినంగా స్క్రీనింగ్ చేస్తున్నారని విదేశాంగ శాఖ చెప్పింది. ఇక భద్రతాపరమైన ముప్పు కారణంగా యూఏఈలోని మిగతా ఎయిర్‌పోర్టులను మూసివేసి ఉంచారని తెలిపింది. ఇక ఇవే వివరాలతో దుబాయ్‌లోని రెండు ఎయిర్‌పోర్టులు కూడా అధికారిక ప్రకటనలు విడుదల చేశాయి.

**ఆ విమానానికి ఎయిర్ ఇండియా ఘన స్వాగతం**

దుబాయ్ నుంచి 149 మంది ప్రయాణికులతో వచ్చిన తమ విమానాన్ని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా ఘన స్వాగతం పలికింది. ఈవివరాలతో ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది. ఫ్లైట్ నంబర్ ఏఐ916డీలో దుబాయ్ నుంచి వచ్చిన అతిథులు, క్రూ సిబ్బందికి స్వాగతం పలికినందుకు సంతోషంగా ఉందని తెలిపింది. మంగళవారం రోజు విదేశం నుంచి భారత్‌కు చేరుకున్న తొలి విమాన సర్వీసు ఇదేనని చెప్పింది. భారతీయుల ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసినందుకు భారత ప్రభుత్వానికి, పౌర విమానయాన డైరెక్టర్ జనరల్(డీజీసీఏ)కు, దుబాయ్‌లోని స్థానిక అధికార వర్గాలకు ఎయిర్ ఇండియా ధన్యవాదాలు తెలిపింది.

**యూఏఈ టు భారత్ నాలుగు ప్రత్యేక విమాన సర్వీసులు : స్పైస్ జెట్**

స్పైస్ జెట్ కూడా యూఏఈకి విమాన సర్వీసులను ప్రారంభించనుంది. మార్చి 4 నుంచి కొన్నిరోజుల పాటు యూఏఈలోని ఫుజైరా నుంచి భారత్‌కు నాలుగు ప్రత్యేక విమాన సర్వీసులను నడుపుతామని వెల్లడించింది. ఫుజైరా నుంచి ఢిల్లీ, ముంబయి, కొచ్చి (కేరళ) మధ్య ఈ విమాన సర్వీసులు నడుస్తాయని తెలిపింది. వీటిలో రెండు విమానాలు ఫుజైరా - ముంబయి రూట్‌లోనే నడుస్తాయని చెప్పింది. ప్రయాణికుల అవసరాలు, పౌర విమానయాన సంస్థ (డీజీసీఏ) అనుమతుల ప్రకారం విమాన సర్వీసుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేస్తామని తెలుపుతూ స్పైస్ జెట్ ఒక ట్వీట్ చేసింది.

# 48 గంటల్లో 8 పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ


ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు. యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ నాయకులతో మాట్లాడారు. అటు కేంద్ర విదేశాంగ శాఖ కూడా ఆందోళ వ్యక్తం చేసింది. మరోవైపు పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఓ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. మంగళవారం మధ్యాహ్నం ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఒమన్, కువైట్? దేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతా అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. గత రెండు రోజుల్లో మొత్తం 8 దేశాధినేతలతో చర్చలు జరిపారు. ఆయా దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను ఉల్లంఘిస్తూ జరిగిన దాడులను ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ వారి ప్రజలతో ఐక్యతగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

**ఆందోళన వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ**

అటు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై విదేశాంగ శాఖ కూడా తీవ్ర ఆందోళ వ్యక్తం చేసింది. పవిత్ర రంజాన్ మాసంలో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి దిగజారడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రకటనను విడుదల చేసింది. ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చడంతో పాటు ఇతర దేశాలకు కూడా విస్తరించిందని తెలిపారు. విధ్వంసం, ప్రాణనష్టం పెరుగుతుండగా సాధారణ జీవనం, ఆర్థిక కార్యకలాపాలు స్తంభించాయని పేర్కొంది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు పెరగకుండా నివారించాలని, పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని భారత్? కోరినట్లు తెలిపింది. గల్ఫ్ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో కొందరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు కనిపించకుండా పోయారని విచారం వ్యక్తం చేసింది.

# ఏడుగురు ఎంబీబీఎస్ విద్యార్థులకు బీఎల్ఆర్ చేయూత

**చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు**



రాష్ట్రంలో ఏడుగురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించింది. మంగళవారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసంలో ఆ ఏడుగురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆయన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు చెక్కులను అందించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పారు. ఇది కేవలం దానంగా కాకుండా, భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడిగా భావించాల్సిన అంశమని వివరించారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే ప్రతిభావంతమైన యువతను ప్రోత్సహిస్తూ విద్య ద్వారా సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల స్థాపనతో "వైట్ కోట్ విప్లవం" సాకారమైందని చెప్పారు. దీని ద్వారా వైద్య విద్య అవకాశాలు విస్తరించి, ప్రభుత్వ వైద్య సేవలు మరింత బలోపేతం అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మహేష్ గౌడ్, ప్రవీణ్, నాగరాజు, బోసాని పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, శ్రవణ్, రఘువరన్, నాని, రాజేష్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్? మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహా క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్?లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్? కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్ముజ్? జలసంధిని మూసివేసినట్లు ప్రటించింది. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

# నాది స్వతంత్ర జెండా

పెడుతున్నట్లు చెప్పారు. మే మొదటి వారంలోనే పార్టీ ప్రకటన ఉంటుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాం నీళ్లు-నిధులు, నియామకాల నినాదాలను సాకారం చేయడంలో విఫలమైందని, మాటలు చెప్పి, హామీల మూటలిచ్చి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాత కథలు చెప్పడం తప్ప కొత్తగా ఒరగబెట్టిందేమీ లేదని ఆరోపించారు. టీఆర్ఎస్ బీఆర్ఎ?సగా మారాక.. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మూడూ జాతీయ పార్టీలేని, వాటికి వంద అంశాల్లో తెలంగాణ ఒక అంశంగా మాత్రమే ఉంటుదని అన్నారు. అందుకే తెలంగాణ ఫస్ట్ అంటూ.. మూడు పార్టీల నుంచి ఓట్లను చీల్చే కొత్త పార్టీగా అవతరిస్తామని తెలిపారు. తనకు ఎవరి మద్దతు లేదని, ఎవరో మద్దతిస్తే ఉపగ్రహంలా వెలుగుదామనుకుంటే ఎక్కువకాలం నడవదని అన్నారు. ప్రజల కోసం, సమాజం కోసం, మంచి మార్పు కోసం నిలబడతానని చెప్పారు.

# జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార గ్రామంలో 30వ రోజుకు చేరుకున్న దళితుల భూమి పోరాటం





**విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్ కోటిని బాబురావు :**

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం పంచదార గ్రామం సర్వేనెంబర్ 2లోని 43. 63 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూడటం దుర్మార్గం 1978 నుండి 31 దళితుల కుటుంబాలు సాగులో ఉన్న ఈ భూమి వారి జీవనాధారం తమ భూములను కాపాడుకోవడానికి గత 30 రోజులు నుండి చిన్న పిల్లలతో సహా దళితుల కుటుంబాలు నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం దారుణం దళితుల భూమి పోరాటానికి మద్దతుగా జూపూడి ప్రభాకర్ ఉంటామని చెప్పడం జరిగింది దళితులు భూమిపై ప్రభుత్వం కన్నెత్తి చూసిన సహించేది లేదు అవసరమైతే మా ప్రాణుల హరిపించి తీర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని చెప్పడం జరిగింది ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి మాల మహానాడు నాయకులు దళిత సంఘాల నాయకులు వైయస్సార్ పి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులు అందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రాంబిల్లి మండలం వైయస్సార్ నాయకులు ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ దివంగుల ఈ భాగం అధ్యక్షుడు రేబాక రాము గూటాల నాగ అప్పలరాజు బుడి బండి అప్పారావు గారపాటి అబద్ధం టీ లోవరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం “అంగన్వాడి కార్యకర్తలపై” దాడులును ఖండించిన. సి.ఐ.టి.యు నాయకులు



ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఏ.పీ.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సి.ఐ.టి యు) అనుబంధం ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసమై దశలవారీగా రిలే నిరాహార దీక్షలకు పిలుపు నివ్వడం జరిగింది. వారం రోజులు గా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించక పోవడంతో మార్చి రెండవ తేదీ చలో విజయవాడ కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. విజయవాడ లోనే “ధర్నా చౌక్” లో అంగన్వాడీలు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. విజయవాడలో అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మంగళవారం తెల్లవారు జామున అంగన్వాడీల ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి నాయకులను,కార్యకర్తలను, అరెస్టలు చేసి వివిధ ప్రాంతాలకు తరలించారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం రోజు రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులో పాత బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి మహిళా కామ్రేడ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దొంగ దెబ్బ తీయడానికి ప్రయత్నం చేసిందని తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీలు పై పోలీసులు ఒక్కసారిగా విజయవాడలోని ధర్నా శిబిరంపై విరుచుకుపడి ఏ మాత్రం ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా అంగన్వాడి మహిళలందరినీ టెంటు నుండి బయటికి వెళ్ళగొట్టడమే కాకుండా బలవంతంగా విచక్షణ కూడా మర్చిపోయి బట్టలు చెదిరిపోతున్నా, లెక్కచేయకుండా లాఠీలతో దాడులు చేయడం చాలా దుర్మార్గమని, ధర్నాలో ఉన్న అంగన్వాడీ నాయకులు కార్యకర్తలను అరెస్టులు చేసి సుదూర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషనులకు తరలించడం చాలా దారుణమని తిరిగి జనం ఒకే చోటకు చేరకుండా టెంట్లను సైతం కూల్చి వేయడం ఈ దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోగా తన వర్గ లక్ష్యాన్ని కనపరిచిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్ష,కార్యదర్శులు, ఏ.ఇంద్రావతి,బి.ఎస్. ప్రభావతి సెక్టార్ లీడర్లు మరియు గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య,నాయకులు బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలఅరెస్టులపై ఖండన

**-తక్షణం విడుదల, చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా**

**మార్చ్ 3 .(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**



అంగన్వాడీ మహిళలపై విజయవాడలో జరిగిన పోలీసు చర్యను ఖండిస్తూ ఈరోజు వెంకటగిరి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్టు కార్యదర్శి ఎన్. స్వరూప రాణి లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీ మహిళలపై అకస్మాత్తుగా పోలీసులను దింపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. మహిళల పట్ల కనీస గౌరవం పాటించకుండా టెంట్లు కూల్చివేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు ఖండనీయమని పేర్కొన్నారు. అంగన్వాడి మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.అంగన్వాడీ సిబ్బంది నేరస్తులు కారని, వారు సమాజానికి సేవ చేస్తున్న కార్మికులని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల ఇతర హామీల అమలే వారి డిమాండ్ అని, అన్నారు. అణచివేతతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. అరెస్టయిన మహిళలను గుంటూరు జిల్లా సత్తెనపల్లి, ఏలూరు జిల్లా పోలవరం వంటి సుదూర ప్రాంతాలకు తరలించారని అన్నారు. ఒకచోట చేరకుండా అడ్డుకోవాలనే ఉద్దేశం కనిపిస్తోందని అన్నారు. అంగన్వాడీ మహిళలు పిల్లలకు పోషకాహారం అందిస్తూ సమాజానికి పునాది వేస్తున్నారని, అన్నారు.వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరారు. అరెస్టయిన అంగన్వాడీ మహిళలను తక్షణం విడుదల చేయాలని, పోలీసు చర్యపై నిష్పక్షపాత విచారణ జరపాలని అన్నారు.తమ పోరాటం శాంతియుతమని, అయితే సంకల్పం దృఢమని వారు స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే బలమని, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే పిలుపుల్ని అందుకొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ ప్రాజెక్ట్ లీడర్స్, ప్రభావతి సుభాషిని, అన్నపూర్ణ,ఉషా, రమణమ్మ, ఉదయకుమారి, విజయ, పోలమ్మ, నవమణి, సిఐటియు వెంకటగిరి కోశాధికారి నిర్మల, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ కమిటీల్లో అన్యమతస్తులను తొలగించాలి.

**-హిందూ సంఘాల ఐక్య వేదిక డిమాండ్...**

**నెల్లూరు సిటీ... మార్చ్ 3 .(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**



దేశం లోనే చారిత్రాత్మక మైన నెల్లూరు రంగనాథ స్వామి ఆలయ ఉత్సవ కమిటీల్లో అన్యమతస్తుల నియమించడం సిగ్గుచేటని ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షులు కాకు మురళి రెడ్డి అన్నారు.మంగళవారం . ఈ మేరకు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ జనార్ధన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు..ఈ మేరకు శివాజీ సేన అధ్యక్షులు, కాకు మురళి రెడ్డి, హిందూ చైతన్య వేదిక నాయకులు పీజీ మహేష్, విశ్వాహిందూ పరిషత్ నాయకులు శశికుమార్ మాట్లాడుతూ...లక్షలాదిమంది హిందువుల మనోభావాలు గాయపరిచేలా కమిటీల్లో వేయడానికి హిందువులే లేరన్నట్టు ఇతర మతాలకు చెందిన వారిని చారిత్రాత్మక ఆలయ ఉత్సవ కమిటీలలో నియమించడం దేవాదాయ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నెల్లూరు జిల్లాలో.. మున్సిపల్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు నగర నియోజకవర్గంలో ఉన్న ఆలయాల పరిస్థితే ఈ విధంగా ఉంటే మరి మిగతా ఆలయాల్లో నియామకాల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నామని ఓవైపు కూటమి ప్రభుత్వ పెద్దలు చెబుతుంటే దేవాదాయ శాఖ మాత్రం అన్యమతస్తులను హిందూ ఆలయ కమిటీల్లో చొప్పించే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని వారు మండి పడ్డారు. 24 గంటల్లో ఆలయ ఉత్సవ కమిటీ లో నియమించిన కుండా శైలజ అనే మహిళను తొలగించాలని, అలా అన్యమతస్తుల తొలగింపు ప్రకటన రాక పోతే స్వామి వారి రథోత్సవం నాడే ఆలయాల పవిత్రత కాపాడుకోవడం కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామని వారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక నాయకులు నాగ శ్రీనివాస్, కనగలూరు వెంకటేశ్వర్లు స్వామి,రామాంజనేయులు, మోహన్, కుంకు బాలాజీ,విశ్వ హిందూ పరిషత్ ఏ వీ ఆర్.మోహన్ రావు, శివాజీ సేన రూపీనేని విజయ్, యస్వంత్ వేదవ్యాస్,నాగుల బాలాజీ, హరి, శివ శంకర్,బీజేపీ మధు తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ హియరింగ్ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**నెల్లూరు సిటీ... మార్చ్ 3 .(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**

ప్రపంచ హియరింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని వీవసఅఏశీజవతీ ఎశీంజూఞ్ఖశ్రీంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. “కమ్యూనిటీల నుండి క్లాస్‌రూమ్‌ల వరకు: అందరికీ హియరింగ్ సంరక్షణ” అనే అంతర్జాతీయ థీమ్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు.: ఐతీ నాగేంద్ర కడప ఏం స్ (ఈ న్ టి ఉ స్మానియా హైద) మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు ఈ కార్యక్రమంలో భాగంగా చెవుల ఆరోగ్యం ఎందుకు ముఖ్యమో, హియరింగ్ లోపాలు ఎలా వస్తాయి, వాటిని ఎలా గుర్తించాలి అనే విషయాలను సులభమైన భాషలో వివరించారు. మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు, సీనియర్ ఈఎన్‌టీ నిపుణులు డాక్టర్ నాగేంద్ర కడప మాట్లాడుతూ, “హియరింగ్ సమస్యలు కేవలం వృద్ధులకే వస్తాయని అనుకోవడం తప్పు. చిన్నపిల్లలు, యువత, ఉద్యోగులు -- అందరికీ ప్రమాదం ఉంది. ముఖ్యంగా హెడ్‌ఫోన్లు ఎక్కువసేపు ఉపయోగించడం, అధిక శబ్దంలో సంగీతం వినడం, శబ్ద కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో పనిచేయడం వంటి కారణాలతో హియరింగ్ లోపాలు పెరుగుతున్నాయి,” అన్నారు. అలాగే ఆయన కొన్ని ముఖ్య సూచనలు చేశారు: పిల్లలు పలుమార్లు పిలిచినా స్పందించకపోతే వెంటనే పరీక్ష చేయించాలి. టీవీ లేదా మొబైల్ శబ్దం ఎక్కువగా పెట్టుకోవడం హియరింగ్ లోపానికి సంకేతం కావచ్చు. చెవిలో నొప్పి, మోత, వినికిడి తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. 60–60 నియమం పాటించాలి (60 శాతం శబ్ద స్థాయిలో రోజుకు 60 నిమిషాలకు మించకుండా వినడం). కార్యక్రమంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక హియరింగ్ పరీక్షలు (ఆడియోమెట్రీ, టైంపానోమెట్రీ) మరియు అవసరమైన చికిత్సా విధానాల గురించి వివరించారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేక హియరింగ్ స్క్రీనింగ్ సదుపాయాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి కనీసం ఒకసారి హియరింగ్ పరీక్ష చేయించుకోవాలని, సమస్యలను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని వైద్యులు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.



## నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక రేడియేషన్ ఆంకాలజీ చికిత్సలు

**నెల్లూరు సిటీ... మార్చ్ 3 .(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )...**




నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, క్యాన్సర్ రోగులకు ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలను అందిస్తోంది. ఇక్కడ అందుబాటులో ఉన్న అత్యాధునిక రేడియేషన్ టెక్నాలజీలు క్యాన్సర్ గడ్డలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్మూలించడమే కాకుండా, రోగి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయి. డాక్టర్ ూా. లోకేశ్వరి మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు అందుబాటులో ఉన్న ప్రధాన చికిత్సా పద్ధతులు:

వి ఏం ఏ టీ - రాపిడ్ ఆర్క్: ఇది విప్లవాత్మకమైన సాంకేతికత. సాధారణ రేడియేషన్ చికిత్సకు పట్టే సమయం కంటే ఇది చాలా వేగంగా (కేవలం 2-5 నిమిషాల్లో) పూర్తవుతుంది. ఐ జి ర్ టి (ఇమేజ్-గైడెడ్ రేడియేషన్ థెరపీ): ప్రతిరోజూ చికిత్సకు ముందు ఇమేజింగ్ ద్వారా క్యాన్సర్ గడ్డ యొక్క ఖచ్చితమైన స్థానాన్ని గుర్తిస్తారు. దీనివల్ల రేడియేషన్ కిరణాలు లక్ష్యం తప్పవు.

ఐ ఏం ర్ టి(ఇంటసిటీ- మౌడలేటెడ్ రేడియేషన్ థెరపీ): ఈ పద్ధతిలో రేడియేషన్ తీవ్రతను కణితి ఆకృతికి అనుగుణంగా మార్చుతారు. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన అవయవాలకు ఎటువంటి నష్టం కలగదు.

స్ బి ర్ టిడ స్ ర్ స్ఆపరేషన్ అవసరం లేకుండానే, చాలా తక్కువ సిట్టింగ్స్‌లో అధిక శక్తివంతమైన రేడియేషన్‌ను నేరుగా క్యాన్సర్ కణాలపైకి పంపే అడ్వాన్స్‌డ్ పద్ధతి. వైద్యుని మాట (ఎక్స్పర్ట్ కోట్) “క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్ ఇప్పుడు కేవలం వ్యాధిని నయం చేయడమే కాకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడటంపై కూడా దృష్టి పెడుతోంది. నెల్లూరు మెడికవర్‌లో మేము ఉపయోగిస్తున్న వి ఎం ఏ టీ మరియు ఐ జి ర్ టి.వంటి అత్యాధునిక సాంకేతికతలు, ఆరోగ్యకరమైన కణజాలానికి ఎటువంటి హాని కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలనే నిర్మూలించడానికి మాకు సహాయపడుతున్నాయి. సరైన సమయంలో సరైన సాంకేతికతను వాడటమే క్యాన్సర్ విజేతగా నిలవడానికి కీలక మార్గం.” మెడికవర్ హాస్పిటల్స్‌లో 24/7 అత్యవసర సేవలు మరియు అత్యాధునిక డే-కేర్ కీమోథెరపీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అధునాతన చికిత్సల వల్ల దుష్ప్రభావాలు తక్కువగా ఉండి, రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

## గుడ్లూరు మండలం కర్లపాలెంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటన



**కందుకూరు ( విజ్ఞాన్ రిపోర్టర్)** కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం సాలిపేట గ్రామంలో మార్చి 4 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో. గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీలోని కర్లపాలెం భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం ఆర్ అండ్ బి మరియు పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగాజరుగుతుంది. కావున తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల కమిటీల నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నారు

